# దొంగనోట్లున్న

కరుణాకుమార



నేను వెర్రిబాగులవాణ్ణీ, అమాయకుణ్ణీఐనప్పటికీ, తెలివైనవాళ్ళూ, లోకంపోకడ తెలిసినవాళ్ళూ మిత్రులుగా వుండటం నా అదృష్టం. అసలే భయస్తుణ్ణీ, మొహమాటస్తుణ్ణీ, మాటపడటమే గాని మళ్ళీ అనటం చాతకానివాణ్ణీ.

మొన్న జీతం వచ్చిందా, అన్నీ వందరూపాయల నోట్సే యిచ్చారు ఆఫీసువాళ్ళు. నా తెలివితక్కువ కాకపోతే, ఏదో బ్యాంకుకెళ్ళి చిల్లర తీసుకోవచ్చా, లేదు, వస్తూవస్తూ ఓ పెద్ద మార్వాడీ కొట్టు కనిపిస్తే దిగి రెండు వందరూపాయల నోట్లిచ్చి, 'చిల్లర యిస్తారా ?' అంటూ అపాలజెటిక్‌గా అడిగాను. కాషియర్ నావైపు కొరకొరా చూసి, గభాలున పెట్టెమూత తెరిచి ఒకరూపాయి నోట్ల కట్టలు రెండు నా ముందర పడేశాడు. అడగ్గానే మన్నించిన మార్వాడీకి కృతజ్ఞతలు చెప్పుకుని, రెండు నోట్ల కట్టలూ జేబులో పెట్టుకుని బయల్దేరాను.

జీతాల్రోజుగదా — ఇంట్లో పిల్లలు ఆశగా చూస్తుంటారని నోట్లకట్టను తెంపి, రెండు ఆపిల్స్ బేరమాడేను. ఆపిల్‌పళ్ళు దర్జాగా సంచీలో వేసుకుని, రెండు రూపాయనోట్లు తీశాను. ఆపిల్ బండివాడు ఆ నోట్లు తీసుకుని యాంత్రికంగా జేబులో పెట్టుకోబోతూ ఓసారి చూసి, అనుమానం వచ్చి, మరోసారి చూసి పక్కవాడికి చూపించాడు. నేనప్పటికే కీడెంచాను. కాళ్లలో వణుకుతో మాట తడబడింది.

'ఏమిటేమిటి ?' అన్నాను.

వాడు 'జాలీనోట్' అన్నాడు.

హిందీ వ్యతిరేకినైన నేను 'ఇది మంచినోటేనే' అని తెలుగులో అని వాడు నావైపు కోపంగా చూడటంవల్ల 'సరే, యిటిచ్చేయ్, నీ పళ్ళు తీసుకో' అంటూ ఆ నోట్లు లాక్కుని జేబులో పెట్టుకుని, పళ్ళు బండీమీద పడేసి గబగబా నడిచాను. గబగబా నడిచానంటే కారణం లేకపోలేదు. వెనకే పోలీసు కానిస్టేబుల్ కూడా వచ్చాడు మరి. ఆపిల్ పళ్ళవాడు హెచ్చిన కంఠస్వరంతో ఏదో అంటున్నాడుగాని దుష్టులకు దూరంగా వుండటం మంచిదిగనక అవి చెవినిపెట్టక గబగబా బస్సెక్కి యిల్లు చేరుకున్నాను.

తెల్లారితే పంపకం మొదలు.

పాలకార్డు.

ఇంటద్దె.

పనిమనిషి జీతం.

కిరాణా పద్దు.

అందరూ పడుకున్న తర్వాత టేబుల్ మీద నోట్లన్నీ పరచి చూశాను. భయంతో గుండె బేజారైంది. ఒకటి కాదు. రెండు కాదు. తీస్తూపోతే ఎన్నో !

ఆ తర్వాత మరో కట్ట విప్పాను. అయ్యో, చెబితే నమ్మరు, మొత్తం ఎనభైకి పైగా నోట్లు. అవి నాకు తెలిసినవి, పరీక్షిస్తే మరెన్ని బైట పడతాయో. ఇంట్లో మా ఆవిడికి చెప్పాలంటే సిగ్గు. నా తెలివికి కేకలేస్తుందని భయం.

పొద్దున్నే లేచి నా ఆప్తమిత్రుడు, శ్రేయోభిలాషి అయినటువంటి రామ్మూర్తి యింటికెళ్లాను.

కాఫీ యిచ్చి, కుశల ప్రశ్నలు వేశాడు రామ్మూర్తి.

జరిగింది చెప్పాను. మచ్చుకు కొన్ని నోట్లు చూపించాను.

రామ్మూర్తి పరీక్షించి,

"చూడు, సుబ్బయ్యా, నువ్వు మళ్లీ ఆ మార్వాడీ దగ్గిరకెళ్లటం దండగ. ఇవి తనవి కాదంటాడు అతడు. ఇక పోలీసు కంప్లెయింట్ అంటావా వాళ్ల చుట్టూ తిరిగే దమ్ములు మనకు లేవు,

"బాంకు. బాంకులో యిస్తే ?" అన్నాను

"మరీ అంత అమాయికంగా మాట్లాడితే ఎలా సుబ్బయ్యా, ఇవేమిటి ? ఫోర్జ్‌డ్ నోట్లు. నువ్వు గనుక బ్యాంకుకు తీసికెడితే వాళ్లు నిన్ను కౌంటర్ వెనక్కుపిలిచి కూర్చోబెట్టి పోలీసులకు అప్ప చెబుతారు. నీకు ఆ నోట్లు ఎలావచ్చాయో, ఎక్కణ్ణించి వచ్చాయో వాంగ్మూలం తీసుకుంటారు. ఇంతా చేస్తే నీకు మంచి నోట్లివ్వరు సరిగదా, నిన్ను కోర్టుచుట్టూ తిప్పుతారు. అందువలన, ఓ సాధుజీవీ, వీటిని నువ్వు ఎలా అమాయికంగా తీసుకున్నావో ? అలాగే నీలాంటి యితర అమాయికులకు అంటగట్టాలి. అది తప్ప గత్యంతరంలేదు."

"రామ్మూర్తి, బాగా చెప్పావు. నీ తెలివి తేటలకు నా జోహార్లు. నా గురించి నీకున్న సదభిప్రాయానికి కృతజ్ఞతలు. మిత్రమా, ఆ పని కూడా నువ్వే చేసిపెట్టి పుణ్యం కట్టుకో. ఇదిగో, ఈరెండు వందల నోట్లూ తీసుకో."

'మరి మార్చినందుకు నాకేమిస్తావు కమిషన్?' అన్నాడు రామ్మూర్తి.

"నీ యిష్టం."

"ఇదిగో, ఇందులో ఇరవైనోట్లు తప్ప మిగతా వన్నీ ఫోర్జ్‌డ్ నోట్లే. మార్చ ప్రయత్నించటం ప్రమాదకరం, ఎప్పుడెక్కడ పట్టుబడతామో తెలియదు. అసలివన్నీ చెత్తకాగితం ముక్కలకిందే జమ. నువ్వు నా మిత్రుడివి గనుక 50 – 50 పంచుకుందాం ఓకే ?"

"నీయిష్టం. బీదవాణ్ణి—ఏమీతోచటంలేదు."

"పోనీ, మరికాస్త కన్సెషన్ యిస్తాను—మంచి నోట్లు నువ్వు తీసేసుకో. మిగతా వాటిలో నే ఫిఫ్టీ ఫిఫ్టీ."

"అంతా నీ దయ."

రామూర్తి వాటిలోంచి మంచినోట్లు పదహారు నాకిచ్చాడు.

మిగతా 184 నోట్లు తీసుకుని నాకు వంద రూపాయల నోటు (మంచిదే) ఇచ్చాడు.

"ఓకే, అకౌంట్ క్లోజ్‌డ్; ఇంక నేను తిరిగ్గా మార్చుకుంటాను" అన్నాడు.

నేను ముకుళిత హస్తాలతో, సజల నయనాలతో, కృతజ్ఞతావచనాలతో శలవు తీసుకుని వచ్చేశాను.

*   *   *

ఆ సాయంత్రం ఆఫీసు దగ్గిర బస్సు కోసం నిలుచుంటే ఎంతకూ బస్సు రాదు. వచ్చినా, అసలే భారీ శరీరం, తోపుడులో ఎక్కలేను. రామ్మూర్తితో ఆ విషయం మాట్లాడదామనుకున్నాను.

కాని, 'అతడేం చేసుకుంటే నాకేం—నా డబ్బులు నాకిచ్చేశాడు.' అనుకుని తృప్తి పడ్డాను.

దూరంగా నిల్చున్న రామ్మూర్తి నా దగ్గిరగా వచ్చి, 'రిక్షాలో వెడదామా ?'' అన్నాడు.

''పద'' అన్నాను.

''ఎవడూ మూడు రూపాయలకు తక్కువ రాడు.''

''రిక్షా కంటే ఆటోయే చవక'' అన్నాను.

''వద్దు, రిక్షాలో లేకపోతే బస్సులో'' అన్నాడు రామ్మూర్తి.

కాసేపటికి, లంబాడీ ముసలాడొకడు రిక్షా తొక్కుతూ వచ్చాడు.

రెండు రూపాయలకు బేరమాడేం.

ఇంటి సందుమొగలో రిక్షా ఆపేసి, నా వంతు రూపాయ నేను రామ్మూర్తికిచ్చాను. రామ్మూర్తి రెండురూపాయలు రిక్షావాడికిచ్చాడు.

పదిగజాలు నడిచామో లేదో —

'హమ్మయ్య. అకౌంటు స్టార్టయింది.'' అన్నాడు రామ్మూర్తి తృప్తిగా నిట్టూర్చి.

''ఏమిటి ? ''

''ఇంకా 182 వున్నాయి.''

''అవును మరి, ఇంకెవరి దగ్గిర మనం మార్చగలం చెప్పు ? హోటళ్లా ? లేదు. వాళ్లు బాంకు కాషియర్లకన్నా కూడా జాగ్రత్తగా చూస్తారు. పెద్దషాపులూ, సినిమాలూ పనికిరావు. బళ్ల వాళ్లు కూడా అందరూ లాభంలేదు. అనుమానం వస్తే గల్లా పట్టుకుంటారు. మరింకెవ్వరున్నారు మనం మోసం చెయ్యగలిగిన వాళ్లు—వీళ్లు తప్ప.''

''అవునవును—'' అన్నాను అతని లౌక్యానికి, జీనియస్సుకు ఆశ్చర్యపోతూ.

ఆ తర్వాత—

పక్కవీధిలో ఓ ముసలవ్వ — చిన్న కొట్టు పెట్టుకుని కూర్చుంది. సీసాల్లో బిళ్లలూ, శనగలూ, పొగాకుకాడలూ, సిగరెట్లూ, అగ్గి పెట్టెలూ—

అక్కడ రామ్మూర్తి ఓ సిగరెట్టు పాకెట్టూ, అగ్గిపెట్టె కొన్నాడు.

''జాగ్రత్త, ఒకసారి మార్చిన చోటకి మళ్లీ వెళ్లకూడదు. ఎంత ముసల్దైనా గుర్తు పట్టితే కష్టం— మనం వుండే వీధిలోనూ, తెలిసిన వాళ్ల దగ్గిరా మార్చకూడదు.''

మరోసారి, ఓ పల్లెటూరి రైతు రేగిపళ్లు, రేగలూ, జామకాయలూతెచ్చాడు గంపలో. రామూర్తి పిల్లలకోసం, ఓ రెండు రూపాయలవి కొన్నాడు.


మరో వారం తర్వాత చెప్పాడు.

''ఫరవాలేదులే, నెమ్మదిగా మారుతున్నాయి. ఇంకా ఆలోచించు, మనం మోసం చెయ్యగలిగిన వాళ్లెవరో —''


''ఇలాంటివాళ్లే ఎవరో వుంటారు. అలగా జనంలోకల్లా అలగాజనం. అమాయకుల్లోకల్లా అమాయకులు. మూర్ఖుల్లోకల్లా మూర్ఖులు. కళ్లు కనిపించనివాళ్లు, నోట్లను అరుదుగాచూసే వాళ్లు, నడవలేనివాళ్లు, మరెవరికీ కంప్లెయిన్ చెయ్యలేనివాళ్లు, మనమీదా, మన మంచి దుస్తుల మీదా నమ్మకంతో...మనవంటి మర్యాదస్తులం — మోసం చేస్తామా అనే గుడ్డి నమ్మకంతో మన మిచ్చిన నోట్లను తీసుకునేవాళ్లు — వీళ్లనుతప్ప మరెవర్ని మోసం చెయ్యగలమంటావు ?''

గండం గట్టెక్కినందుకు మనసులోనే సంబర పడిపోతూ ''ఔనౌను అంతే'' అన్నాను. ★



రు. 45,000 విలువ చేసే బహుమతులు గెలవండి


మొదటి బహుమతి — 165 లీటర్ల రిఫ్రిజిరేటరు


రెండవ బహుమతి — కేసెట్ స్టీరియో 12 వా. లేదా రు. 2,500 నగదు.


మూడవ బహుమతి — క్వార్ట్జ్ విశాల క్లాక్ లేదా రు. 750 నగదు.

100 కన్సొలేషన్ బహుమతులు — రు. 280 తగ్గింపు ధరకి మిక్సర్-కమ్-గ్రైండర్ లేదా రు. 180 తగ్గింపు ధరకి ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్


విశాల్ క్వార్ట్జ్ గోడ గడియారం

త్వరలో ప్రధానమైన స్టోర్స్‌లో లభిస్తుంది 8 మోడల్స్‌లో
ఈ క్రింది మూడు లైనులలో మేము 17 నుంచి 25 వరకు ఉన్న అంకెలను, ఏ ప్రక్క కూడినా మొత్తం 63 వచ్చే విధంగా ఉపయోగించాము

| | | |
|---|---|---|
| ఇరవై | ఇరవై అయిదు | పద్దెనిమిది |
| పంథొమ్మిది | ఇరవై ఒకటి | ఇరవై మూడు |
| ఇరవై నాలుగు | పదిహేడు | ఇరవై రెండు |

మీరు చేయవలసిందల్లా !
18 నుంచి 26 వరకు ఉన్న అంకెలను, మొత్తం మూడు లైనులలోను ఎటునుంచి కూడినా 66 వచ్చే విధంగా, మూడు లైనులలోను ఉపయోగించండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రీ మాత్రమే స్వీకరిస్తారు. ప్రతి విజేతకు పోస్టు ద్వారా తెలియజేస్తారు. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం. దానికే కట్టుబడి ఉండాలి. మీ పేరు, చిరునామా ఇంగ్లిషులో లేదా హిందీలో మాత్రం వ్రాయండి.
ఎంట్రీలు 15 రోజులలోగా అందాలి.
ఈ కొత్త ఉత్పత్తిని ప్రజాదరణ పొందేటట్టు చేయడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు.

VISHAL SALES CORP.
8750 SHIDIPURA, KAROL BAGH, NEW DELHI-110005

VS-393